

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 5 ఏప్రిల్, 2025 | 8 పేజీలు

ప్రాధాన్యతా రంగాల లక్ష్యాలను అధిగమించాలి

ప్రైమరీ సెక్టార్ల అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. అన్ని ప్రాధాన్యతా రంగాలను మరింత పటిష్టం చేసి.. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.. అన్ని రకాల ప్రాధాన్యతా రంగాలకు చెందిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించాల్సిన ప్రగతి.. తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ వ్యవసాయ శాఖకు సంబంధించి జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 2 లో

డిడిఆర్‌సి సమావేశాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 8న నిర్వహించబోయే డిడిఆర్‌సి సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం 2 లో

నీటి ఎద్దడిపై చర్యలు

- అవసరమైన చోట బోర్లు - అక్రమ కుళాయిల క్రమబద్ధీకరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: పురపాలిక పరిధిలో ఎక్కడైనా నీటి సమస్య ఉత్పన్నమైతే వెంటనే తమకు సమాచారం అందించడం ద్వారా సమస్య పరిష్కారానికి దోహదపడాలని మున్సిపల్ కమీషనర్ శేషఫణి సూచించారు. శుక్రవారం చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. అక్రమ కుళాయి కనెక్షన్ల వ్యవహారంపై సమావేశంలో చర్చించారు. ఈ కనెక్షన్లకు సంబంధించి నోటీసులు జారీ చేస్తామని అప్పటికీ క్రమబద్ధీకరించుకోని పక్షంలో వాటిని తొలగిస్తామని కమీషనర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై అభిప్రాయాలు 2 లో

అరటి రైతులకు.. పెనుగాలుల భయం

మండలంలో సాగవుతున్న అరటి పంట వివరాలు

మండలం	హెక్టార్లు
పులివెందుల	1966
సింహాద్రిపురం	474
తొండూరు	132
వేంపల్లి	1761
వేముల	2117
మొత్తం	4841

విశాలాంధ్ర-లింగాల: వేసవి వచ్చిందంటే అరటి రైతులకు గుండెల్లో దడ పుడుతుంది. ప్రతి ఏటా వేసవిలో పెనుగాలులు రావడం సహజం. ఏప్రిల్ నుంచి మే మొదటి వారం లోపు వడగాలులు వీయడం సహజ సిద్ధం. ప్రస్తుతం వేసవి రానే వచ్చింది ప్రస్తుతం ఉన్న ఉష్ణోగ్రతలను చూస్తే వడగాలులు (పెనుగాలులు) ఎక్కడ విరుచుకుపడతాయోనని అరటి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గత రెండేళ్లు మినహాయిస్తే గడచిన కాలాలలో ప్రకృతి వైపరీత్యాలకు అరటి రైతులు దెబ్బతిన్నారు. పది రోజుల క్రితం వీచిన గాలివాన బీభత్సానికి లింగాల మండల పరిధిలో సుమారు 5వేల ఎకరాలల్లో అరటితోటలు ధ్వంసమయ్యాయి. ఆ మేరకు ఉద్యానశాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. దెబ్బతిన్న పంటలను రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు చుట్టపు చూపుగా రావడం, పలకరించడం షరా మామూలే, కానీ పూర్తి స్థాయిలో మాత్రం పరిహారం అందలేదని రైతులు వాపోతున్నారు. వేలాది రూపాయలు సాగుకు పెట్టుబడి వినియోగించి దిగుబడి 2 లో

ఈ దఫా దెబ్బతిన్న పంటల వివరాలు ఇలా..

కోమన్నూతల	1450ఎకరాలు	490మంది రైతులు
పార్నపల్లి	360 ఎకరాలు	150మంది రైతులు
వెలిదండ్ల	150ఎకరాలు	40మంది రైతులు
మురారిచింతల	180ఎకరాలు	40మంది రైతులు
లింగాల	80ఎకరాలు	30మంది రైతులు
లోపట్నూతల	130ఎకరాలు	40మంది రైతులు
రామట్లపల్లి	45ఎకరాలు	15మంది రైతులు
చిన్నకుడాల	30ఎకరాలు	10మంది రైతులు
పెద్దకుడాల	30ఎకరాలు	10మంది రైతులు
మొత్తం	2455హెక్టార్లు	రైతులు 825మంది

నేడు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- టీటీడీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు
- 6న ధ్వజారోహణం, 6, 7వ తేదీలలో కవి సమ్మేళనం



3 లో

భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జాతీయ రహదారుల విస్తరణ, సోలార్ పార్కుల ఏర్పాటు కోసం చేపట్టిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాలు, లీగల్ క్లియరెన్స్ ప్రక్రియలను 2 లో

పొగాకు రైతుల ఆత్మఘోష

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: బి.కోడూరు మండలంలోని మున్నెల్లి, తూపల్లె, గోవిందాయపల్లె, టమటంవారిపల్లె, బోడిగుండుపల్లె పలు గ్రామాల రైతులు దాదాపు 600 ఎకరములపైగా పొగాకు పంట సాగు చేశారు. జిపిఎస్ కంపెనీ యాజమాన్యం చెప్పిన విధంగా వాను కారు 2 లో

అరటి రైతులకు పెనుగాలుల భయం

మొదటి పేజీ తరువాయి..

దశలో పెనుగాలుల దాటికి నేలకొరకడం సాగు రైతులకు తీరని నష్టాలు వస్తాయి. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని చక్రాయపేట మండలం మినహా మిగిలిన అన్ని మండలాలలో అరటి సాగవుతోంది. గత ఎనిమిది సంవత్సరాలుగా కృష్ణా జలాలు అందుబాటులో ఉన్న కారణంగా అరటి సాగుపై రైతులు మొగ్గు చూపుతున్నారు ఆ మేరకు కాల మండలంలో 4841 హెక్టార్లు, పులివెందుల 1966 హెక్టార్లు, సింహాద్రిపురం 474హెక్టార్లు, తొండూరు 132 హెక్టార్లు, అలాగే వేంపల్లి 1761 హెక్టార్లు, వేముల మండలంలో 2117 హెక్టార్లలో అరటి సాగవుతోంది. ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో దిగుబడి చేతికందే పరిస్థితిలో ఉంది. సాగు కోసం అరటి పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ఈ స్థితిలో పకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఎలా అని సాగు రైతులు సమాలోచనలు జరుపుతున్నారు. సాధారణంగా ప్రతి యేటా ఏప్రిల్ చివరి వారం లేదా మే నెల మొదటి వారంలో పెనుగాలులు వీస్తాయి. అయితే ఈ దఫా ముందస్తుగా ప్రవేశించి అరటి రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. లింగాల మండల పరిధిలో కోమన్నూతలలో 1450ఎకరాలు, 490 మంది రైతులు, అలాగే పార్నపల్లి 360 ఎకరాలు, 150 మంది రైతులు, వెలిదండ్ల 150 ఎకరాలు, 40 మంది రైతులు, మురారిచింతల 180 ఎకరాలు,40 మంది రైతులు, లింగాల 80ఎకరాలు,30 మంది రైతులు, లోపట్నూతల 130 ఎకరాలు, 40 మంది రైతులు, రామట్లపల్లి 45 ఎకరాలు, 15 మంది రైతులు, చిన్నకుడాల 30 ఎకరాలు, 10 మంది రైతులు, అలాగే పెద్దకుడాల 30ఎకరాలు 10 మంది రైతులు మొత్తం 2455హెక్టార్లలో అరటికి సంబంధించి మొత్తం 825 మంది రైతులు తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఉద్యానశాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి ప్రాథమికకంగా అంచనా వేశారు. ప్రస్తుతం వీస్తున్న పెనుగాలులు అరటి రైతులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. దిగుబడి చేతికందే వరకు పెనుగాలుల గండం తప్పిపోవాలని రైతులు కోరుకుంటున్నారు. ఆ దిశగా పకృతి సహకరించాలని, అరటి రైతులకు ఎలాంటి ఉపద్రవం రాకూడదని ఆశిద్దాం.

భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

మొదటి పేజీ తరువాయి..

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జాతీయ రహదారుల విస్తరణ, సోలార్ పార్కుల ఏర్పాటు కోసం చేపట్టిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాలు, లీగల్ క్లియరెన్స్ ప్రక్రియలను పెండింగ్ లేకుండా. త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పెండెన్సీపై.. శుక్రవారం కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జేసీ అదితి సింగ్, డిఎఫ్ఓ వినీత్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. అందులో భాగంగా.. బెంగుళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి.. భూములను కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. అలాగే... జిల్లాలో ఏర్పాటు చేస్తున్న.. మూడు రకాలైన సోలార్ అనుబంధ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను, ఇతర అనుమతులను క్లియర్ వెంటనే.క్లియర్ చేయాలన్నారు. రోడ్డు విస్తరణ, నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనర్జీ ప్రాజెక్టు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, అనుమతులకు సంబంధించిన ఫైళ్లను రెవెన్యూ అధికారులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో.. జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు సాయిశ్రీ, చిన్నయ్య, ఎన్ హెచ్ఏఐ ఎస్టీసీ వెంకటపతి, పీడీ అశోక్ కుమార్, డిప్యూటీ మేనేజర్లు వేణుగోపాల్, సుదర్శన్ కుమార్, ఆర్అండ్‌బి నేషనల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, నెడ్ క్యాప్ జిల్లా అభివృద్ధి అధికారి ఎల్లారెడ్డి, వివిధ సోలార్ పవర్ ప్రాజెక్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వల్లూరు ఎస్ఐగా పెద్ద ఓబన్న



విశాలాంధ్ర - వల్లూరు: వల్లూరు ఎస్ఐగా పెద్ద ఓబన్న శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. గత కొన్ని నెలలుగా ఎస్ఐ స్థానం ఖాళీగా ఉంది. అప్పటి నుంచి కమలాపురం ఎస్ఐ వల్లూరు ఎస్ఐగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే జిల్లా వ్యాప్తంగా 16 మంది ఎస్ఐల బదిలీల నేపథ్యంలో తొండూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పెద్ద ఓబన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎవరైనా అక్రమాలకు, దొంగతనాలకు, జూదం, గుట్కా, మట్కా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

లక్ష్యా అకాడమి విద్యార్థులు ప్రభంజనం

9 మంది అగ్ని వీర్ ఆర్మీ ఉద్యోగాలలో విజయం

విశాలాంధ్ర-కడప: కడప నగరంలోని లక్ష్యా అకాడమి లోని విద్యార్థులు అగ్నివీర్ ఆర్మీ ఉద్యోగాల నందు 9మంది విజయం సాధించారు.ఇటీవల విడుదలైన అగ్ని వీర్ ఆర్మీ ఫలితాలలో విజయం సాధించిన లక్ష్యా అకాడమి విద్యార్థులను డైరెక్టర్ బసిరెడ్డి పోలిరెడ్డి అభినందించారు.విజయం సాధిం చిన విద్యార్థులు సి.ఆది రాజ శేఖర్,కె. నాగేశ్వర్ రెడ్డి, ఎస్. కాశీ విశ్వనాథ్, ఐ.వెం కట శివకుమార్, యు.రామమోహన్, జె.సం తోష్ కుమార్, డి.మహేష్, డి.చరణ్, వి.రవితేజ విద్యార్థులందరు ఆర్మీ జనరల్ డ్యూటీ కి సెలెక్ట్ అయ్యారు. వారు శుక్రవారం విశాలాంధ్ర తో మాట్లాడుతూ విద్యార్థులు విజయం సాధించటంలో కృషి చేసిన లక్ష్యా అకాడమి అధ్యాపక బృందానికి,స్టాఫ్ కు డైరెక్టర్ బసిరెడ్డి పోలిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల అగ్నివీర్ ఆర్మీ నందు నోటిఫికేషన్ వెలువడినది అప్లికేషన్ చివరి తేదీ ఏప్రిల్ 10.2025 అభ్యర్థులు గమనించ గలరు. నిరుద్యోగ యువతి యువకులకు సువర్ణావకాశమన్నారు.అగ్ని వీర్ ఆర్మీకు ఉచిత శిక్షణ ఇవ్వబడునని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవలిసిన దిగా కొరడమైనది. మరిన్ని వివరాలకు 995 9952048 నంబర్ని సంప్రదించాలన్నారు.

నీటి ఎద్దడిపై చర్యలు

మొదటి పేజీ తరువాయి..

తెలపాలని సమావేశానికి హాజరైన పాలకపక్ష సభ్యులను కోరగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచనల మేరకు నీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. కౌన్సిలర్లు తమ పరిధిలో నీటి సమస్య ఉంటే వెంటనే తెలపాలని తద్వారా సమస్య పరిష్కారానికి కృషి జరిగేలా చూడాలని కమీషనర్ సూచించారు. కౌన్సిలర్లు ప్రతి అంశానికి సహకరించడం ద్వారా పట్టణ అభివృద్ధికి బాటలు వేయాలని కమీషనర్ కోరారు. అవసరమైతే బోర్లను తవ్వి నీటి ఎద్దడిని నివారించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచనల మేరకు ఇప్పటికే అనేక ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి గుర్తుచేశారు. తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ వజ్రా చంద్రకళ, కౌన్సిలర్లు ఎరికల్‌రెడ్డి, భాస్కర్, ప్రశాంత్, కోఆప్షన్ సభ్యులు మహ్మద్‌రఫీతో పాటు సచివాలయాల అమెనిటీస్ పాల్గొన్నారు.

డిడిఆర్‌సి సమావేశాన్ని విజయవంతం చేయాలి

రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరగబోయే డిడిఆర్సి (డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ రివ్యూ కమిటీ) సమావేశంపై జిల్లా అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ వారి శాఖలకు సంబంధించిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సిపిఓకి అందించిన సమగ్ర నివేదికలను క్లుప్తంగా సులభంగా అర్థం చేసుకునే విధంగా మార్పులు చేసి అందజేయాలన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా ఇన్చార్జి మంత్రికి అనుకూలంగా తయారు చేయాలని సిపిఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పొగాకు రైతుల ఆత్మఘోష

మొదటి పేజీ తరువాయి..

పంటగా పొగాకు సాగు చేసుకుంటే మేలైన ఆదాయం వస్తుందని జిపిఎస్ కంపెనీ వారు రైతుల దగ్గరకు వచ్చి మూడు నెలలుగా పొగాకు పంట వలన ఉపయోగాలు తెలిపారని వాళ్లు చెప్పిన ఘనుగుణంగా మేము వానకారు పంటగా కొంతమేరకు పొగాకు పంట మాకుఅనుకూల కొంత మేరకు పొగాకు పంట సాగు చేశామని రైతులు తెలిపారు. వాన కారు పంటలో మాకు పొగాకు పంటపై కొంతమేర లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం డిసెంబర్లో జిపిఎస్ కంపెనీ యాజమాన్యం ఎడగారు పంటగా పొగాకు సాగు చేస్తే మంచి ఆదాయం వస్తుందని క్వింటాకు 18,500 ధర ఇస్తామని తెలిపారు అన్నారు. రైతులమైన మేము పొగాకు పంటను వారికి అనుగుణంగా ప్రతి రైతు రెండు నుంచి నాలుగు ఎకరాలు ఐదు ఎకరాల మేర సాగు చేశామన్నారు. పొగాకు పంటకు ఎకరాకి దాదాపు 1,50,000 మేర ఖర్చు చేశామని పంట చేతికి వచ్చిన తర్వాత షెడ్లలో ఉంచిన పొగాకు మార్చి 14వ తేదీన జిపిఎస్ కంపెనీ తీసుకువెళ్తామని తెలిపారని ఇప్పటివరకు పొగాకు తీసుకపోగా గ్రేడింగ్ వ్యవహారం తెరపైకి తెచ్చారన్నారు. గురువారం కురిసిన గాలి వానకి పొగాకు చెట్లు పూర్తిగా విరిగిపడి పొగాకు మొత్తం నీళ్లలో తడిసి పూర్వయిందని రైతులందరూ లబోదిబో మంటూ వాపోయారు. జిపిఎస్ కంపెనీ రెండు మూడు రోజుల్లో పొగాకు తీసుకెళ్తామని చెప్పి ఇంతవరకు తీసుకుపోగా వానకు తడిచిన పొగాకును పట్టించుకోకుండా ట్రేడింగ్ పద్ధతి పెట్టరని గ్రేడింగ్ పద్ధతి లో ఒక్క రూపాయి కూడా మాకు ఆదాయం ఉండదని కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాదని రైతులందరూ ఆవేదన వ్యక్తపరిచారు. పొగాకు పంటను జిపిఎస్ కంపెనీ మొదటి లాగే తీసుకువెళ్లి రైతులకు చెప్పిన విధంగా గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో మాకు ఆత్మహత్యలేచరణమని రైతులు తెలిపారు. సెంటు భూమిలేని రైతులంకూడా భూమిని కౌలుకు తీసుకొని ఎకరాకు 15000 గుత్త చెల్లించి పొగాకు పంట సాగు చేశామని కౌలు రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. మేము వేసిన పొగాకు పంటకు పూర్తి న్యాయం చేయాలని జిపిఎస్ కంపెనీ వేడుకుంటున్నామని రైతులు తెలిపారు.

ప్రాధాన్యతా రంగాల లక్ష్యాలను అధిగమించాలి

మొదటి పేజీ తరువాయి.. డివిజన్ల వారీగా టార్గెట్లు కేటాయించి సాగుబడి విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు.. అధిక దిగుబడులను సాధించేలా.. యాజమాన్య పద్ధతులను రైతులు పాటించేలా అవగాహన పెంచాలన్నారు. ప్రధానంగా విత్తనాల ఉత్పత్తి, పంటల మార్పులు, మైక్రో న్యూట్రియన్ల పై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో చిరుధాన్యాల పంటల సాగుబడిని పెంపొందించాలని ఆదిశగా రైతుల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే ఉద్యాన పంటల సాగును ప్రోత్సహిస్తూ మండలం, గ్రామాల వారీగా ఆయా ప్రాంతాల్లో పండ్లు, పూలు సాగుకు అనుకూలమైన తోటల పెంపకాన్ని చేపట్టేలా రైతులకు అవగాహన పెంచాలన్నారు. మార్కెట్ లక్ష్యాలకు అనుగుణంగా చీని, అరటి పంటల కొత్త రకాలను ప్రోత్సహిస్తూ సాగు చేసే విధంగా రైతులను సిద్ధం చేయాలన్నారు. అలాగే మండలాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించేలా రైతుల్లో అవగాహన పెంచాన్నారు. ఎపిఎంఐపి ద్వారా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పశుసంవర్ధక శాఖను మరింత విస్తృతం చేస్తూ.. పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకల పెంపకందార్లను ఆర్థికంగా ముందుకు నడిపే సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. మత్స్య శాఖకు సంబంధించి.. జిల్లాలోని అన్ని రిజర్వాయర్లు, నీటి వనరు ఉన్న ప్రాంతాల్లో చేపల ఉత్పత్తిని పెంపొందిం చాలన్నారు. ప్రాధాన్యత రంగాలకు చెందిన జిల్లా అధికారులు ఆయా రంగాలలో నిర్దేశించిన లక్ష్యాలను యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. అలాగే వర్షాలకు దెబ్బ తిన్న పంటల నష్టంపై రిపోర్ట్ అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.శారదా, ఉద్యాన శాఖ జిల్లా అధికారిని సుభాషిని, ఏపీఎంఐపి పీడీ వెంక టేశ్వర రెడ్డి, మార్కెటింగ్ శాఖ, మత్స్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర – పీలేరు: పీలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులకు అందుబాటుగా క్యాంటీన్ ప్రారంభించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి వారి సహకారంతో నిర్వాహకులు జిలానీ, షమ ఆధ్వర్యంలో క్యాంటీన్ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా టీడీపీ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి బాబు రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ చంద్రశేఖర్‌లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు, వేడినీరు, ప్రజలకు నాణ్యమైన భోజనము టిఫిన్ అందించాలని, క్యాంటీన్ ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యదర్శి, పీలేరు ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, ఎంప్లాయిస్ యూనియన్ పీలేరు డిపో గౌడ్ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, టిడిపి సీనియర్ నాయకులు జాఫర్ ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర, తెలుగు పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్, బుజ్జు, నౌలాక్, ఇస్మాయిల్, అత్తార్ చాంద్ బాషా, చెన్నారెడ్డి కాలనీ హరి, కాలనీ ఎర్ర సీను, షౌఖత్, చంద్రలేఖ, బాలాజీ, టిడిపి శ్రేణులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హబీబ్ బాషా జనసేనలోకి చేరుతాననడం అవాస్తవం: పవన్



విశాలాంధ్ర – పీలేరు: వైసీపీకి చెందిన సర్పంచ్ హబీబ్ బాషా జనసేనాలోకి రమ్మన్నటున్నారని, నాయకులు మంతనాలు చేస్తున్నారని ప్రచారాలన్నీ అవాస్తవమని పీలేరు మండల జనసేన జనరల్ సెక్రటరీ పవన్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జనసేనలోకి చేరాబోతున్న వార్తని ఖండిస్తూ, పీలేరు సర్పంచ్ హబీబ్ మీద వస్తున్న అవినీతి ఆరోపణలు, పంచాయతీకి కట్టవలసిన నిధుల సొమ్ము మీరే కజేశారని వస్తున్న ఆరోపణలు వీటికి సమాధానం చెప్పే ధైర్యం ఉందా అని సూటిగా అడుగుతున్నామని తెలిపారు. అలాగే గత ప్రభుత్వంలో మీరు వాలంటీర్లను ముందు పెట్టితమ అధినేత, పవన్ కళ్యాణ్‌ని ప్యాకేజీ స్టార్ ఇలా అసమ్య పద్దజాలతో మాట్లాడించిన మీరు తక్షణమే మీడియా ముందుకు వచ్చి సమాధానం చెప్పాలి అని అయన ఆరోపించారు.

నేడు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- టీటీడీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు - 6న ధ్వజారోహణం, 6, 7వ తేదీలలో కవి సమ్మేళనం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నా యి. ఏప్రిల్ 5న సాయంత్రం 6 నుండి రాత్రి 8గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు, ఎండవేడిని తట్టుకునేలా చలువపందిళ్లు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆలయ గోపురాలు, కల్యాణవేదిక, ఇతర ప్రాంతాల్లో పుష్పాలంకరణలు, రంగురంగుల విద్యుత్ దీపాలు, విద్యుత్ కటౌట్లతో శోభాయమానంగా అలంకరించారు. భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కౌంటర్లు తదితర ఏర్పాట్లు చేశారు.

6న ధ్వజారోహణం

6న ధ్వజారోహణంతో శ్రీ కోదండరామ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం, రాత్రి 7 నుండి 9 గంటల వరకు శేష వాహనసేవ జరుగను న్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 6న శ్రీ రామనవమి, ఏప్రిల్ 9న హనుమత్సేవ, ఏప్రిల్ 10న గరుడసేవ జరగనున్నాయి. ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. అనంతరం గజ వాహనసేవ నిర్వహిస్తారు. ఏప్రిల్ 12న రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి

కవి సమ్మేళనం

శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం, శ్రీ పోతన జయంతిని పురస్కరించుకుని టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీ సాయంత్రం 4 నుండి రాత్రి 7 గంటల వరకు పోతన భాగవతం అంశంపై కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 7వ తేదీ రామయాణంలోని కాండలపై కవి సమ్మేళనం జరుగుతుంది.

ఆలయ చరిత్ర

ఈ ఆలయానికి పురాతన, చారిత్రక ప్రాశస్త్యం ఉంది. ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతామూర్తులు ఉండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలానగరం అని కూడా అంటారు.

శాసనాల ప్రకారం

ఈ ఆలయాన్ని మూడు దశల్లో నిర్మించారని, 14వ శతాబ్దంలో నిర్మాణం ప్రారంభమై 17వ శతాబ్దంలో పూర్తయిందని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. ఉదయగిరిని పాలించిన కంపరాయలు ఈ ప్రాంతంలో ఒకసారి సంచరిస్తాడు. వేట మీద జీవనం సాగించే వంటడు, మిట్టడు ఇక్కడికొచ్చిన కంపరాయలకు, ఆయన పరివారానికి శ్రీరాముడు సృష్టించిన బుగ్గనీటితో దప్పిక తీరుస్తారు. వీరిరువురి కోరికపై కంపరాయలు ఆలయాన్ని నిర్మించి ఒంటిమిట్ట గ్రామాన్ని ఏర్పాటుచేస్తాడు. క్రీ.శ 1356లో బుక్కరాయలు ఈ ఆలయాన్ని ప్రారంభించాడు.ఆ తరువాత కాలంలో విజయనగరరాజులు, మట్లిరాజులు క్రమంగా గుడికి అంతరాళం, రంగమండపం, మహా ప్రాంగణం, గోపురం, రథం నిర్మించారు. ఒంటిమిట్ట చుట్టుపక్కల గ్రామాల రాబడిని ఆలయ కైంకర్యాలకు వినియోగించారు. వావిలికొలను సుబ్బారావు భిక్షాటన చేసి విరాళాలు సేకరించి ఆలయానికి పూర్వ వైభవం తెచ్చారు.

రాములవారిపై సాహిత్యం

ఎందరో మహాకవులు తన సాహిత్యం ద్వారా శ్రీరామచంద్రుని కరుణకు పాత్రులయ్యారు. పోతన ఇక్కడే భాగవతాన్ని అనువదించినట్టు తెలు స్తోంది. అయ్యలరాజు తిప్పయ్య ఒంటి మిట్ట రఘువీర శతకం చెప్పారు. రామభద్రుడు 'రామాభ్యుదయం' రచించారు. నల్లకాల్వ అయ్య ప్ప ఒంటిమిట్ట రాముని వరం పొంది వరకవి అయ్యారు. ఉప్పు గొండూరు వేంకటకవి ఒంటిమిట్ట రశరథరామ శతకం చెప్పారు. వావిలికొలను సుబ్బారావు ఆంధ్రవా ల్మీకి రామా యణాన్ని మందర వ్యాఖ్యతో రచించారు. తాళ్లపాక అన్న మయ్య రాము నిపై పలు సంకీర్తనలు ఆలపించారు.

పురాణాల ప్రకారం ఆలయ చరిత్ర ఇలా ఉంది

శ్రీమహావిష్ణువు త్రేతాయుగంలో శ్రీరామ చంద్రునిగా అవతరించాడు. సీతాలక్ష్మణ సమేతుడై దండకారణ్యంలో సంచరిస్తుండగా సీతాదేవి దప్పిక తీర్చేందుకు భూమి లోనికి బాణం వేయగా నీరు బుగ్గ పుట్టింది. అదే ఒంటిమిట్ట రామతీర్థం అయింది. సీతాన్వేషణ కోసం జాంబవంతుడు సహకరించాడు. ఆ జాంబవంతుడు సేవించిన సీతాలక్ష్మణ సమేత శ్రీ రామ చంద్రుడే ఒంటిమిట్ట గుడిలో కొలువై ఉన్నాడు.

రాత్రి కురిసిన వర్షం కారణంగా గుండాపురం చెరువు అలుగునీరు

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం: మండలంలోని టీ చౌదరి వారి పల్లె పంచాయతీ పరిధిలో ఉన్న గుండాపురం గ్రామంలో రాత్రి కూర్చున్న వర్షానికి పక్కనే ఉన్న చెరువు నిండి గ్రామంలో భయాందోళనకు గురయ్యారు కొండ ప్రాంతంలో నుండి వర్షపు నీరు అక్కడే నున్న చెరువు చేరడం కాలవంత బూడిపోవడంతో వర్షపు నీరుప్రతి సారి వర్షం వచ్చినపుడు ఇబ్బందులు పడుతున్న ప్రజలు రాజకీయ నాయకు లు ప్రతి ఎలక్షన్లలో రావడమే తప్ప హామీలు ఇస్తున్నారు కాని చెరువుకు పూర్తి పరిష్కారం చేయకుండా కాలం గడుపుతున్నారు. రాజకీయ నాయకులు మాట ఇవ్వడమే తప్ప మోరీలు ఏర్పాట్లను చేయాలని మరమ్మత్తు చేయడం లేదు, ప్రస్తుతం విద్యుత్ సౌకర్యంకూడా లేదు గ్రామమంతా చీకటిమయం కంపచెట్లతో నిండి ఉండడంతో ఏ విషపురుగులు ఏ ప్రమాదం జరుగుతుంది అని గ్రామం లో ప్రజలు అందరూ భయాందోళనలో గురి అవుతున్నారు. నీరు నిలిచి ఉన్నాయి. గుండాపురం గ్రామంలో జరిగే ఈ పరిణామానికి పూర్తి పరిష్కారం చూపాలి. ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మండల పార్టీ నేతలు తీసుకెళ్లి ఇబ్బంది నుంచి బయట వేస్తారని కోరుకుంటున్నాము అంటూ గుండాపురం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో 29 సంవత్సరాలు క్రితం బీసీ పల్లె వద్ద ఉండే వారిని చెరువు పక్కనే ఉండడంతో నీరు కూడా చేయండి ఇప్పుడు తిరిగి మళ్లీ రోడ్డు పక్కకు రావడంతో కాల్వవాలని బూడిపోవడం కంప చెట్లు ఊడిపోయాయి అందువల్లనే గ్రామాలలోకి నీరు వస్తున్నాయని అధికారులు ప్రజాప్రతినిధులు ఎన్నికల ముందు హామీలు ఇస్తారు విఫ్లమైతున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కొండాపురం గ్రామ ప్రజల సమస్యలను నెరవేర్చంలో పార్టీ నేతలు అధికారులు చూపించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అనంతరం ఇరిగేషన్ ఇరిగేషన్ అధికారులు ఆయకట్టు చైర్మన్ లగసాని వీరయ్య యాదవ్ గంగరాజు కొందరు పరిశీలన చేశారు.

విధేయతకు పెద్దపీట

ఎర్రగుంట్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నాగరాజు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: బీజేపీ పార్టీ అనుబంధ సంస్థ అయిన దళితమోర్చాలో సీనియర్ నేతగా గుర్తింపు పొందిన ఆర్ నాగరాజుకు ఎర్రగుంట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వరించింది. ఎన్డీఏ కూటమి లో భాగస్వామి అయిన బీజేపీకి ఈ పదవి ని కేటాయించడంతో పార్టీ అధిష్టానం నాగ రాజు సేవలను గుర్తించి అవకాశం కల్పిం చింది. ఈ సందర్భంగా నాగరాజు స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, టీడీపీ నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు జంగి టి వెంకటసుబ్బారెడ్డి, మండల కూటమి పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఎమ్మెల్యే ఆదినా రాయణరెడ్డి సూచనల మేరకు పనిచేయ డంతో పాటు పదవికి వన్నె తెస్తానని నాగరాజు పేర్కొన్నారు.

దాహార్తిని తీర్చడం ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం లక్ష్యం: చైర్మన్ జోగిరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: దాహార్తిని తీర్చడమే ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ప్రధాన లక్ష్యమని తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. సింహాద్రిపురం మండల కేంద్రంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ " ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం " దాహంతో వున్నవారికి దాహాన్ని తీర్చడం ఒక మంచి పద్ధతి అన్నారు. ప్రతి పేదవానికి అలాగే తాగు నీరు సరిగా అందనటువంటి ప్రతి ప్రాంతానికి వారి దాహాన్ని తీర్చడానికి అమలు చేసిన ఈ పథకం ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుందన్నారు. అందుకు కారణం రాష్ట్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు కావడం, అదేవిధంగా కూటమి ప్రభుత్వం ప్రజల కోసం.. ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ప్రజల కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టీడీపీ నాయకులు పుప్పాల శ్రీధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి,, రాజగోపాల్ రెడ్డి టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిఎస్సికి ఆన్లైన్లో ఉచిత శిక్షణ

- జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సురేష్

విశాలాంధ్ర-రాయచోటి: మెగా డిఎస్సికి సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆన్లైన్లో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని, ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోగలరని జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. అర్హులైన వారు రాయచోటిలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం (గిరిజన బాలుర పాఠశాల వెనుక, రాజంపేట రోడ్డు) నందు దరఖాస్తులు పొంది అక్కడే సమర్పించాలన్నారు. ఉచిత ఆన్లైన్ కోచింగ్ ప్రారంభ తేదీ తదితర వివరాలు త్వరలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అధికారులు తెలియజేస్తారన్నారు.

కొద్దిపాటి వర్షానికి రోడ్డు జలమయం

విశాలాంధ్ర- సిద్ధవటం : కొద్దిపాటి వర్షానికి రోడ్డు జలమయం అవ్వడంతో అటు ప్రయాణికులకు వాహన దారులకు ఇబ్బందులు తలెత్తాయి. మండలంలోని మాచుపల్లి, కడప రహదారి, టక్కోలి గ్రామం వద్ద గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి ప్రధాన రహదారిపై వర్షపునీరు భారీగా నిలవడంతో అటు ప్రయాణికులకు వాహనదారులకు వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించడంతో రహదారి కనపడక అవస్థలు పడ్డారు. రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ఈ దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు పేర్కొన్నారు. రోడ్డు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

మిట్స్ లో ఎస్సీసి ఎయిర్ వింగ్ తనిఖీ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్సీసి ఎయిర్ వింగ్ తనిఖీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రూప్ కెప్టెన్ ఆర్.జే ఆత్రే కమాండింగ్ ఆఫీసర్ ఎస్.క్కుయెన్ మరియు మాస్టర్ వారెంట్ ఆఫీసర్ ఎల్.సంతోష్ కుమార్, తిరుపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.జే ఆత్రే మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద యూనీఫాం యువజన దళంగా ఎన్సీసీ ప్రసిద్ధి పొందింది అని, రేపటి పౌరుల్లో క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్సీసీ ఎంతో ప్రసిద్ధి చెందిందని ఆయన అన్నారు. ఆధునిక విద్యా వ్యవస్థలో ప్రతి విద్యార్థి ఎన్సీసీ చోటు కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని, ఎన్సీసీ క్యాడెట్ వారానికి కనీసం నాలుగు గంటల చొప్పున సమయం కేటాయించాల్సి ఉంటుంది అని అన్నారు. సర్టిఫికెట్ పొందిన అభ్యర్థులకు ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆర్మీలో అవకాశం కల్పిస్తారుఅని, ఎన్సీసీ ఏ, బీ, సీ సర్టిఫికెట్లు కలిగిన వారికి పోలీస్ నియామక పరీక్షల్లో అదనంగా మార్కులు కేటాయిస్తారు అని, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, నిఘా, భద్రత, సెక్యూరిటీ ఉద్యోగాల్లో వీరికి ప్రాధాన్యం లభిస్తుందన్నారు. కళాశాలలోని మెకానికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగాలలో ఎయిర్ ఫోర్స్కు ఉపయోగపడే పరికరాలను తనిఖీ చేయడం జరిగింది. కార్యకమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, యెన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్ మరియు ఎన్సీసి విద్యార్థులు పాల్గొన్నారు.

కళా విద్య ద్వారా సృజనాత్మక అభివృద్ధి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి లోని డైట్ కళాశాలలో "ఆర్ట్ ఎడ్యుకేషన్ ఎగ్జిబిషన్" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డి.ఎడ్ ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అజయ్ కుమార్ బాబు గారు కార్యక్రమాన్ని ప్రారంభించి, కళా విద్య ప్రాముఖ్యతను వివరించారు. కళా విద్య విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సృజనాత్మకతకు, భావ ప్రకటనకు గొప్ప వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈ. ప్రసూన , సీనియర్ సివిల్ జడ్జ్, రాయచోటి, మాట్లాడుతూ కళా విద్య దాగిన ప్రతిభను వెలికితీయటానికి తోడ్పడుతుందని, విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా భావాలను వివిధ కళారూపాలలో వ్యక్తీకరించగలగడం ఎంతో ముఖ్యం అని వివరించారు. విద్యార్థులు రూపొందించిన అనేక రకాల ఆర్ట్ వర్క్స్ మరియు మోడల్స్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు: ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: సమాజంలో ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పెనగలూరు మండలం జడవారిపల్లి హరిజనవాడ గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు సీతారాముల గుడి ప్రారంబోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్,మదన్ మోహన్ స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలపై లైంగిన వేధింపులు పాల్పడిన వారిపై

ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలి: విద్యార్థి సంఘాల డిమాండ్

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు పట్టణంలోని ఏవీఆర్ పాఠశాల ఆరోతరగతి విద్యార్థినీలపై అసభ్యకరంగా ప్రవర్తించిన కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్యపై కేసు నమోదు చేయాలని, అలాగే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని శుక్రవారం విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ ఆర్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలులో వరుసగా విద్యార్థినులపై లైంగిక దాడులు జరుగుతున్న కనీసం యాజమాన్లు వారిపై చర్యలు తీసుకోకుండా ప్రవర్తించడం దారుణం. విద్యార్థులకు మంచి నైపుణ్యం, చదువు చెప్పాల్సినటువంటి వారే నేడు విద్యార్థినిలపై లైంగిక దాడులు చేయడం ఘోరమైన పరిస్థితి బద్వేలులో కనపడతా ఉంది. ఇలాంటి సంఘటనలు జరిగితే రాబోవు రోజుల్లో విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి విద్యార్థులపై లైంగిక దాడి చేసిన పోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలని. అలాగే ఏవీఆర్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో రవి, శ్రీనివాసులు, అనిల్, ఓబులేసు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చేసిన అధికారులపై

కేసులు నమోదు చేయాలి

విశాలాంధ్ర- మదనపల్లె : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చేసిన అధికారులపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చెయ్యాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్ డిమాండ్ చేస్తూ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ కు చెందిన ఎర్రయ్య అంబేద్కర్ పై అభిమానంతో రెండేళ్లక్రితం తన స్వగ్రామం సదుం మండలం కలకటవారిపల్లెలో తనసొంత ఖర్చు రూ.4లక్షలు వెచ్చించి అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాడన్నారు. జీర్ణించుకోలేని అగ్ర వర్ణాల వారు తమ అధికార పలుకుబడిన ఉపయోగించి అంబేద్కర్ విగ్రహాన్ని కూలదోయడం దుర్మార్గమన్నారు. రక్షించాల్సిన అధికారులైన ఎస్ఐ, సిఐ, తహశీల్దార్ దగ్గరుండి అంబేద్కర్ విగ్రహాన్నే కూల్చేయడమేంటని ప్రశ్నించారు. అధికారులపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంతో పాటు వెంటనే యధా స్థానంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత సంఘాలతో ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

మాజీ సీఎం ఇలాఖాలో..

వేంపల్లి పంచాయతీ అధ్వానం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: మాజీ సీఎం జగన్ ఇలాఖా వేంపల్లె పంచాయతీ అధ్వానంగా తయారైందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి విమర్శించారు. ఐదేళ్ల పాటు సాగిన జగన్ పాలనలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న సామెతగా ఉందన్నారు. వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లి గ్రామ పంచాయతీ సమస్యల సుడిగుండంలో చిక్కుకుని కొట్టుమిట్లాడు తోందన్నారు. గత మార్చి నెల 5వ తేదీన విచారించిన నేపథ్యంలో అక్రమాలు జరిగాయని ఈవోను బదిలీ చేశారన్నారు. పారిశుధ్య ,వాటర్ స్కీమ్ సిబ్బందికి 5నెలలుగా జీతాలు అందలేదన్నారు. నియోజక వర్గ ఎమ్మెల్యే జగన్ కు ప్రతిపక్ష నాయకునీ హోదా తప్ప నియోజకవర్గ సమస్యలు పట్టడం లేదన్నారు. అలాగని అధికార కూటమి స్థానిక నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వుంది అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వేంపల్లె సమస్యలపై స్పందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామాంజనేయ రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,బద్రి నాథ్, నాగరాజు, రమణ, వినయ్, మదార్,చందు,గంగోజీ,గంగ రాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గుట్టల్లో గురప్ప స్వామి హుండీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని గురప్పగారి పల్లె వద్ద వున్న శ్రీశ్రీ మద్దిమాను గురప్పుడు స్వామి దేవాలయం అన్నదాన సత్రంలో వున్న హుండీని గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళి అందులోని నగదును దోచేసి హుండీని స్వామివారికి ఎదురుగా వున్న గుట్టల్లో పడవేశారు. గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో పెద్దగా వర్షం రావడాన్ని కూడా దొంగలు అనుకూలంగా మార్చుకున్నట్లు అనిపిస్తోంది. దేవస్థానం ఈఓ నరసప్పను, అక్కడి ప్రధాన పూజారి వేణు స్వామిని విషయం గురించి ఫోనులో అడుగగా అబ్బే ఏమీ పోలేదు, వుంటే గింటే వెయ్యి నుంచి రెండు వేలు హుండీలో ఉండవచ్చు అన్నారు. పోలీసులకు తెలియపరిచామన్నారు.

గ్రామంలో ఐదవ తరగతి వరకు స్కూల్లో కొనసాగించాలి

ఎంఈఓ కు వినతి పత్రం సమర్పణ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం :సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని నరసన్నపల్లె గ్రామస్తులు శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి,2) వెంకటేశ్వర్లు ను కలిసి నరసన్న పల్లె గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు కొనసాగించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలో స్కూల్ ఏర్పడినప్పటి నుండి ఐదవ తరగతి వరకు కొనసాగిస్తూ ఉన్నారని అయితే గత ప్రభుత్వంలో మూడు, నాలుగు,ఐదు తరగతులను ఒకటిన్నర కిలోమీటర్ దూరంలో ఉన్న హై స్కూల్ కు మార్చడంతో చిన్నపిల్లలు, వికలాంగుల పిల్లలు చాలా ఇబ్బందులకు గురయ్యారని ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలని గతంలో పలుమార్లు నిరసన కార్యక్రమాలు తెలియజేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే పట్టా సుధాకర్ యాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని,ఈ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చెంద్రాయుడు,గంగయ్య, ఓబులేసు,చలపతి, నారాయణ యాదవ్, డి సుబ్బయ్య యాదవ్, జయరాం,బాల గురవయ్య, రామయ్య, విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి వివరణ ఈ సమస్యలో పై అధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రవాణా పేరుతో సరుకును కాజేసిన వ్యక్తుల అరెస్ట్

విశాలాంధ్ర - బద్వేలు : ఈ నెల 2వ తేదీన సెంచరీ ఫ్యాక్టరీ వారు వారి ఫ్యాక్టరీ లోనుండి నకిలీ పత్రాలు ఇచ్చి పైన్ లాజిస్టిక్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ తరపున మోసపూరితముగా ఆకుల మహేష్ నెల్లూరు జిల్లా సీతారాంపురం మండలం సీతారాంపురం గ్రామం పొంగవనం శివకుమార్ నెల్లూరు టౌన్ సంతపేట అనే ఇద్దరు వ్యక్తులు,నమ్మక ద్రోహముతో సుమారు అయిదు లక్షల రూపాయల విలువగల ప్లయ్వుడ్ మెటీరియల్ ను లోడు చేసుకుని వెళ్లి వాటిని కలకత్తాకు చేర్చ లేదని ట్రాన్స్పోర్ట్ ఏజెంట్ కాలే శేఖర్ ఇచ్చిన పిర్యాదు మేరకు బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది. సొత్తును నకిలి రికార్డులు తయారు చేయడానికి ఉపయోగించిన ముద్దాయి శివ కుమార్ యొక్క సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని పై ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్ట్ లో హాజరు పరుచడమైనది. మీడియా సమావేశంలో బి.కోడూర్ ఎస్సై రాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర- మదనపల్లె :రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి మండలం లో జరిగింది. పోలీసుల కథనం మేరకు సుమారు 55 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి బసినికొండ సాయిబాబా గుడి వద్ద రోడ్డు పక్కన నడిచి వెళుతుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. తీవ్రంగా గాయపడిన ఆ వ్యక్తి అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాల కోసం, అదే విధంగా ప్రమాదానికి కారణమైన వాహనం అచూకీ కోసం విచారణ చేపట్టారు.

ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాన్ని డిఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని మాధవరం,1 గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని కడప డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ చేశారు.

మండలంలోని మాధవరం-1 గ్రామం పార్వతీపురంలో శుక్రవారం ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాన్ని కడప డిఎంహెచ్వో నాగరాజు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి నీరు ఉన్నచోట లార్వా ఉత్పత్తి కాకుండా సిబ్బంది తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పాటించాలని ప్రతి శుక్రవారం గ్రామాల్లో పర్యటించి అపరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు సూపర్వైజర్ రమణయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎంవీఆర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవీ రమణారెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ ఎంవీఆర్ 82వ జయంతి సందర్భంగా కళాశాలలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డా.ఎంవీఆర్ జయంతి సందర్భంగా 92మంది విద్యార్థులతో రక్తదానం చేశారు. కాలేజి కరస్పాండెంట్ ఉమా మురళీధర్ రెడ్డి రక్తదానం చేసి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రవిశంకర్, సురక్ష రక్తదాన సంస్థ అధినేత ఓబుళరెడ్డి, మురళీధర్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. కాలేజి పూర్వ విద్యార్థుల సంఘం వారు సహకారం అందించారు. అనంతరం విద్యార్థులకు కాలేజీ యాజమాన్యం భోజన వసతిని ఏర్పాటు చేశారు.

ఒంటిమిట్ట అభివృద్ధికి సహకరించాలి

కడప జిల్లా టిడిపి అధ్యక్షుడికి వినతి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండల అభివృద్ధికి కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికారి విజయ శేఖర్ రెడ్డి ఒంటిమిట్ట ఎంపీటీసీలు విజ్ఞప్తి చేశారు శుక్రవారం కడపలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒంటిమిట్ట ఎంపీటీసీలు జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు గా మీ సహకారం మాకు ఇంకా కావాలి అంటూ పార్టీకి కృషి చేయడానికి ఒంటిమిట్ట మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడా విజయశేఖర్ రెడ్డి తో పాటు యం.పి.టి.సి లు . సుబ్బారెడ్డి సుంకేసులభాష మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీబీ నిర్ధారణ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ క్షయ నిర్మూళన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం నాడు సీవై టీబీ నిర్ధారణ ఆధునిక స్క్రీనింగ్ పరీక్షలను డీఎంహెచ్ఓ ప్రారంభించారు. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని అన్నారు. సీవై టీబీ టెస్ట్ అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉందన్నారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు మొదటి టెస్ట్ డోస్ వేసి చూపించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ రాజారత్నం, టీబీ హెచ్‌వి సిద్ధారెడ్డి, ప్రసాద్ మరియు సబ్ యూనిట్ అధికారి సాధు శ్రీనివాసులు, సిఓఎంవి సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని

రాజ్యాంగ పరిరక్షణ దినంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ :బిఆర్ అంబేద్కర్ జయంతిని రాజ్యాంగ పరిరక్షణ దినంగా ప్రభుత్వం ప్రకటించాలని దళిత హక్కుల పోరాట సమితి(డిహె చ్పిఎస్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఇమ్మాని యేల్, కానగల మునే య్యలు డిమాండ్ చేశారు.శుక్ర వారం హెచ్ మిన్ భవన్ లో మాట్లాడారు. 5వ తేదీన నిర్వహించే బాబు జగజీవన్ రామ్ జయంతిని, అలాగే 11వ తేదీన నిర్వహించే మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని, 14వ తేదీన నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వమే ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నష్టపోయిన రైతులకు పూర్తి సహాయాన్ని అందిస్తాం

టీడీపీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి

విశాలాంధ్ర - బద్వేల్ : బద్వేల్ నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాల కారణంగా పలు చోట్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, దీంతో రైతులు భారీ నష్టాన్ని ఎదుర్కొన్నారని తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ధైర్యంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోరే ప్రభుత్వమని, రైతుల కోసం ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించి వారిని ఆదుకుంటామని తెలిపారు. ఇప్పటికే నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను సైతం ఆదేశించినట్లు పేర్కొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తాం

కో ఆప్షన్ మెంబర్ గౌస్ బాషా

విశాలాంధ్ర -రాజంపేట : పట్టణ కేంద్రంలోని ఒకటవ వార్డులో ఉన్నటు వంటి మండల పరిషత్ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్ బాషా అన్నారు. శుక్రవా రం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉపాధ్యాయులు పిల్లలకు నాణ్యతమైన విద్యను అందిస్తారన్నారు. రానున్న రోజుల్లో ఈ పాఠశాలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు సయ్యద్ గౌస్ భాషను శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగజ్యోతి, స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు ఈనాయతుల్లా, కరీం, మోసిన్ ఖాన్ సిఆర్పి సుబ్బరాయుడు, భార్గవి విద్యార్థులు పాల్గొన్నారు.

భావన టౌన్షిప్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వ భూములలో వెలసిన భావన టౌన్షిప్‌ను తక్షణమే కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కడప కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమాన్ని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతకొమ్మదిన్నె మూల వంక 692/1ఏ,1,బి,2, 718/2, 719/1,3, 720/1,2, మొదలైన సర్వే నెంబర్లలో 500 కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను ఆనాటి పాలకులు, ప్రభుత్వ అధికారులు ఇద్దరు కలిసి తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వ ఆదాయాన్ని అక్రమంగా కొల్ల కొట్టారని ఆయన ఆరోపించారు. దీనిపై రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ, టిడిపి, సిపిఐ, కాంగ్రెస్, తదితర పార్టీలతో ఐక్య ఉద్యమాలు నిర్వహించామని, గత మూడు సంవత్సరాల నుండి మండల తాసిల్దార్ మొదలుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు అన్ని తరగతుల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, భావన టౌన్షిప్ అక్రమాల పైన 400 పేజీల ఆధారాలతో కూడిన పుస్తకాన్ని వారికి అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అక్రమానికి గురైన ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ధర్నా నిర్వహించామని, అధికారులు వెంటనే దీనిపై స్పందించాలని లేని పక్షాన ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఇదే ప్రాంతం నందు రిలేనిరాహార దీక్షలు చేపడతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్సియు రాష్ట్ర కార్య దర్శి సిద్దిరామయ్య ఆర్సిపి నగర కార్యదర్శి ముగ్గల్ భాష ఆర్ సిపి చింతకొమ్మదిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు రాయలసీమ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి, తస్లీమ్, సభ్యులు కరిమున్, చాన్ బేగం, శోభారాణి, రైతు నాయకులు మునిరెడ్డి, ప్రతాపరెడ్డి దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేశు, నగర కార్యదర్శి అజయ్,మునేంద్ర నాయకులు లోకేష్ రెడ్డి, విజయ్, రవి, చిన్నోడు, గంగన్న, పుష్పరాజు, శంకరయ్య, శివరాం తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎల్ నిర్వహిస్తున్న

జూనియర్ సివిల్ జడ్జ్ మోడల్ పరీక్షకు హాజరుకండి

కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప బార్ అసోసియేషన్ హాల్ నందు శనివారం ఉదయం 11 గం.నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ మోడల్ పరీక్షకు యువ న్యాయవాదులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కడప బార్ సోసియేషన్ అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రవదన పిలుపు ఇచ్చారు. శుక్రవారం వారు బార్ అసోసియేషన్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16న జరగబోతున్న జూనియర్ సివిల్ జడ్జ్ పరీక్షకు ముందుగా జరగబోతున్న ఐఏఎల్ మోడల్ పరీక్ష చాలా ఉపయోగకరంగా ఉంటుందని వారు అన్నారు. శనివారం ఉదయం 10:15 నిమిషాలకే బార్ అసోసియేషన్ హాలు వద్దకు పరీక్ష రాయదలుచుకున్నవారు చేరుకోవాలని 11 గంటలకు ఖచ్చితంగా మోడల్ పరీక్ష ప్రారంభమవు తుందని, ప్రతి ఒక్కరూ ప్యాడ్ వెంట తెచ్చుకోవాలని ఐఏఎల్ జిల్లా నాయకులు సి. సుబ్రహ్మణ్యం, టీ. ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడప బార్ ఉపాధ్యక్షులు ఉమాదేవి, ట్రెజరర్ సురేష్, స్పోర్ట్స్ సెక్రటరీ చిన్నయ్య పాల్గొన్నారు.

ఉపాధిహామీ హక్కుల ఉద్యమకారుడు బేడీ

విశాలాంధ్ర-గాలివీడు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హక్కుల ఉద్యమకారుడు నరేంద్రసింగ్ బేడీ అని ఉపాధిహామీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారులు, ఉమ్మడి కడపజిల్లా యంగ్ ఇండియా ప్రాజెక్ట్ సిబ్బంది పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం సభాభవనంలో నరేంద్ర సింగ్ బేడీ స్మారక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రానికి చెందిన బేడీ 55 సంవత్సరాల క్రితం గుట్టూరులో యంగ్ ఇండియా సంస్థను స్థాపించి కరువు, పేదరికానికి నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్రవేశారన్నారు. సుస్థిర, సేంద్రియ వ్యవసాయం,ఉపాధి కల్పన ద్వారా జిల్లాను అభివృద్ధి వైపు నడిపించారన్నారు.అంతేగాక ఉత్తమ పౌర సమాజమే లక్ష్యంగా పనిచేశారని,అసంఘటిత కార్మికులను సంఘటితం చేసి,ఎన్నో పోరాటాలను కొనసాగించారని గుర్తుకు చేశారు.ఆయన కృషితోనే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూపకల్పన జరిగిందని కొనియాడారు. అనంతరం ఆయన జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో యంగ్ ఇండియా కార్యకర్తలు,ఉపాధి సిబ్బంది, వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు.

మానవత ఆదుకుంది

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న కె.జ్యోతిని మానవత స్వచ్ఛంద సంస్థ ఆదుకుంది. జ్యోతి మోకాలి శస్త్ర చికిత్సకు అవసరమైన నిధులు సంస్థ రూ.5వేలు, మాజీ అధ్యక్షులు కల్లూరు గంగాధర్‌రెడ్డి రూ.5వేలు మొత్తంగా రూ.10వేలు ఇవ్వడం జరిగింది. సంస్థ ప్రతినిధులకు జ్యోతి తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపింది.

రీ సర్వేపై అవగాహన కలిగి ఉండాలి: తాహసీల్దార్

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రీ సర్వే చేయించడం జరుగుతోందని ఆ రీ సర్వేపై ప్రతి రైతుకు అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశ్యంతో అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరుగుతోందని తాహసీల్దార్ సరస్వతి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఓబులంపల్లెలో రీ సర్వేపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసీలార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రైతుకు ఉన్న చిన్న చిన్న భూ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని హద్దులలో గానీ భూ కొలతలలో గానీ తేడాలు ఉండకూడదన్న ఉద్దేశ్యంతోనే రీ సర్వే చేయించుకొని సమస్యలు పరిష్కరించుకో వాలన్నారు. ఈ ర్యాలీలో చల్లా వెంకటసుబ్బారెడ్డి, ముండ్ల శ్రీనివాసులు రెడ్డి, సర్వేయర్ సోమశేఖర్, ఆర్ఐ కౌశిక్, వీఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, విఆర్ఏలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఉద్యాన సాగుకు ప్రోత్సాహం -ఉపాధికి ఊతం

5 ఎకరాల్లోపు చిన్న, సన్న కారు రైతులు అర్హులు

విశాలాంధ్ర - అట్లూరు: ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకానికి ఎస్సీ ,ఎస్టీ, చిన్న మరియు సన్న కారు రైతులు మాత్రమే అర్హులు అని మొత్తం కుటుంబ సభ్యులకు 5 ఎకరాల్లోపు భూమి కలిగి ఉండాలని బద్వేల్ క్లస్టర్ ప్లాంటేషన్ సూపర్వైజర్ పి మల్లేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండ్ల తోటల సాగు చేసే రైతులకు జాబ్ కార్డు కలిగి ఉండాలని అలాగే బోరు లేదా బావి ఉండి కరెంటు సౌకర్యం కలిగి ఉండాలి. దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాసుపుస్తకం, వన్ బి, అడంగల్, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు జిరాక్స్, ప్రతులు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఏ ఈ ఓ, ఏ పీ ఓ లో ఎవరికైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏదైనా సందేహం ఉంటే 9000891246 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు అన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించండి

విశాలాంధ్ర-చెన్నూరు : బడిఈడు పిల్లలను ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బడులలో చేర్పించాలని ఉపాధ్యాయులు సుందరరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమాచుపల్లె గ్రామంలో ఇంటింటికీ తిరిగి బడి పిల్లలను చేర్పించాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాల యొక్క ఉద్దేశ్యాలను విధి విధానాలను ప్రభుత్వ ఉద్దేశ్యాలను ప్రతి ఒక్కరికీ తెలియజేయడం జరిగిందని ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సునీత, సీఆర్‌టీఏఫ్ తంగెళ్ల గురయ్య, గ్రామ నాయకులు భరత్, గ్రామపెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

రజకుల స్థలాలు కబ్జాదారుల నుండి కాపాడాలని వినతి

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె పంచాయతీ గ్రామ పొలం సర్వేనెంబర్ 812లో గత 27సంవత్సరాల క్రితం బద్వేల్ మంత్రి బిజివేముల వీరారెడ్డి రజకులకు 66 ప్లాట్లు, మూడు ఎకరాల 30 సెంట్లు కేటాయించి పట్టాలు ఇవ్వడం జరిగినది. కానీ గత మూడు రోజుల క్రితం కొంత మంది కబ్జాదారులు ఆ స్థలాలలో కన్ను వేసి బేస్మట్టాలను దోజర్‌తో తోసివేశారు ఈ విషయమై టిడిపి యువనేత రితీష్ రెడ్డి విన్నవించు కోవడం జరిగినది. వారు తక్షణమే తహసీల్దార్‌తో ఫోన్లో మాట్లాడారు తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు .నరసయ్య రామయ్య సుబ్బయ్య నాగయ్య తదితర రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ చెల్లించడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన పారిశుద్ధ్య కార్మిక కుటుంబాలకు అన్యాయం జరుగుతోందని ఇన్సూరెన్స్ చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మస్తాన్ డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శుక్రవారం మదనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం 2024 జులై నెలకు పారిశుద్ధ కార్మికులకు ఇన్సూరెన్స్ టైం అయిపోయిందని వెంటనే కార్మికులకు ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాలని కోరినా నేటికీ అధికారులు ఇన్సూరెన్స్ చెల్లించడంలో నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిన కార్మిక కుటుంబాలు ఇన్సూరెన్స్ అందక నష్టపోతున్నారన్నారు. గతంలో క్లాప్ వెహికల్స్ 17 వెహికల్స్ ఉండేవి ఇంటింటి చెత్త సేకరణ చేసి మదనపల్లి పట్టణము పరిశుభ్రంగా ఉంచడానికి ఉపయోగపడిన వాహనాలు లేఖన పోవడంతో పారిశుద్ధ్య పనులకు ఇబ్బంది కలుగుతున్నది గతంలో స్థానిక మున్సిపాలిటీకి సంబంధించిన ఆటోలు మరమ్మతులు చేస్తే అవి పారిశుద్ధ్య పనులు మెరుగుపరచడానికి బాగుంటుందని గతంలో పలుమార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్, మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమలప్ప, దేవేంద్ర, వాసు, పృథ్వీరాజ్, వంశీ, శ్రీనివాసులు, యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు

హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లె: హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్ట్ చేసినట్లు టూ టౌన్ సిఐ ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె రామ్ నగర్‌కు చెందిన సురేంద్ర బాబు(38), శ్రీనివాసులు(38) అక్కడి పార్కులో ఉండగా బర్మా వీధికి చెందిన వేణుగోపాల్ రెడ్డి భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు అన్న కసితో, ఈ నెల 1రాత్రి ఇద్దరిపై కత్తితో దాడి చేసి హత్యా యత్నంకు పాల్పడ్డ విషయం తెలిసిందే. ఈ ఘటనపై డీఎస్పి కొండయ్యా నాయుడు ఆదేశాలతో సీఐ రామచంద్ర సూచనల మేరకు ఎస్ఐ రహీం, ఏఎస్ఐ రమణ హత్యాయత్నంకు పాల్పడ్డ బర్మావీధి వేణుగోపాల్ రెడ్డి పై కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు అనంతరం నిందితున్ని శుక్రవారం మధ్యాహ్నం అరెస్టు చేశామని తెలిపారు.

ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో సిఐ సమావేశం

విశాలాంధ్ర- బద్వేలు : కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు మైదుకూరు సబ్ డివిజనల్ ఆఫీసర్ జి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బద్వేల్ అర్బన్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్, ఎస్ఐలు సత్యనారాయణ, రవికుమార్ సిబ్బంది బద్వేలు గోపవరం మండలం విద్యాశాఖ అధికారులు, కలసి బద్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూల్స్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్, టీచర్లకు, బద్వేల్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు సమావేశంఏర్పాటు చేసి బాల బాలికల చట్టాల గురించి బాలికలపై జరిగే నేరాలు గురించి పోక్సో చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, బాలికల పైన ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించి,నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడునని వారి పాఠశాల ఆవరణంలో భద్రత నిమిత్తం సీసీ కెమెరాలు, ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు.

ఏకలకుంటలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి ఆలయం వద్ద నూతన ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి నిర్మాణ పూజ కార్యక్రమాన్ని పంచాయతీలోని నాయకులు గ్రామస్తులు భక్తులు గుడి నిర్మాణ దేవదాయ శాఖ ఆదేశాల మేరకు మూడుకోటి పైగా నిధులను కేటాయించడం అదే గ్రామానికి చెందిన స్థానికుడు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ చొరవతో ఆలయ నిర్మాణానికి దేవదాయ శాఖ జరిగిందని అందులో భాగగానే ఆలయ నిర్మాణానికి నిర్వహించారు. ఈ నూతన ఆలయ నిర్మాణానికి మాలేపాటి సుబ్బారావు, బ్రహ్మంగారిమఠం తెదేపా మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, మండల కన్వీనర్ కూనపులి రాజా నాయుడు, సర్పంచ్ జోత్స్న దేవి రామాంజనేయులు, పెరుగు వీరయ్య, వెంకటేష్, గంగన్న, ఓబయ్య, గంగి నాయుడు, బుజ్జి, వెంకటసుబ్బయ్య, పెరుగు నాగేంద్ర, చక్రపాణి నాయుడు, చంద్ర, పుట్టాల శివ యాదవ్, ఓవిల్లా వెంకటయ్య, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని నాక్ భవనంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు దరఖాస్తులు ఆహ్వానించనున్నట్లు సహాయ సంచాలకు రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పులివెందుల నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, జమ్ములమడుగు నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతి యువకులకు పలు కోర్సుల నందు ఉచిత మధ్యాహ్న భోజనం తో శిక్షణ అందించేందుకు ఆసక్తి కలిగి న వారినుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నా మన్నారు. డొమెస్టిక్ ఐటీ హెల్ప్ డెస్క్ అటెండెంట్ (పులివెందుల), డిజిటల్ మార్కెటింగ్ అసిస్టెంట్ (జమ్మలమడుగు) 10 ఆపైన చదువుకున్న వారు వయస్సు: 18 సం. నుండి 40 సం. వరకు శిక్షణకు కావలసిన సామగ్రి ఉచితంగా అందిస్తామన్నారు. పై రెండు కోర్సులలో సుమారు రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి ఆ రంగాలలో ఉపాధి కల్పిస్తారన్నారు. ఆసక్తి కల వారు ఏప్రిల్ 14 వ తేదీ లోపు పులివెందుల, జమ్ములమడుగు నందు నాక్ శిక్షణ కేంద్రాలను సందర్శించాలని, మరింత సమాచారం కొరకు 99851 42155 (పులివెందుల), 9912133531 (జమ్మలమడుగు) నెంబర్లను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

టూ టౌన్ సీఐగా సదాశివయ్య

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు టూ టౌన్ సీఐగా సదాశివయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ టూ టౌన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే కాకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేస్తానని తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి

విశాలాంధ్ర-పీలేరు: అల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అన్నమయ్య జిల్లా, పీలేరు పట్టణంలోని అన్ని మసీదుల్లతో పాటు జామియా మసీదు లోని శుక్రవారం ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింల హక్కులకు తీవ్ర నష్టం కలగనుందని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఇది ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ ముత్తవల్లి అల్లాఉద్దీన్, హజరత్ ముక్తి, అబ్దుల్లా, షేక్ షాకీర్, అబిద్, ఉబేదుల్లా, దావుద్, ఖాజా, పెద్ద సంఖ్యలో రాజకీయ రహితంగా ముస్లిం యువత, ఆటో డ్రైవర్లు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

నార్మల్ డెలివరీ తోనే తల్లి బిడ్డలకు ఆరోగ్యం

విశాలాంధ్ర- కలికిరి: మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ వైద్యశాల నందు డాక్టర్ వై పవన్ కుమార్, డాక్టర్ గైనకాలజిస్ట్ ల ఆధ్వర్యంలో గర్భవతులకు నార్మల్ డెలివరీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు ప్రభుత్వ వైద్యశాలనుండి ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి ఆపరేషన్లు చేయించుకొని డెలివరీ అవుతున్నారని అన్నారు. అయితే ఆపరేషన్ల ద్వారా డెలివరీ అయిన వారికి తల్లి బిడ్డలకు కూడా క్షేమంగా ఆరోగ్యంగా లేరని అన్నారు. గర్భవతులు ప్రతినెల ప్రభుత్వ వైద్య శాలలో ఉన్నటువంటి గైనకాలజిస్ట్ ప్రభుత్వ వైద్య అధికారులతో కలిసి సూచించిన మందులను మంచి ఆహారాన్ని తీసుకోవడం వలన సాధారణ ప్రసవంఅవుతారని అన్నారు.

రైతు సేవ కేంద్రం సిబ్బందికి సమీక్ష సమావేశం

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు ఎంపీడీవో కార్యాలయంలో పీలేరు, కే.వీ.పల్లి, కలకడ మండల రైతు సేవ కేంద్రం సిబ్బందికి సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాయచోటి శ్రీ బి.చంద్ర నాయక్ రైతులకు 50శాతం రాయితీపై పవర్ స్ప్రేయర్ అందజేశారు.అలాగే రైతు విశిష్ట సంఖ్య ప్రాముఖ్యతను వివరించారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది అందరూ రైతులకు విశిష్ట సంఖ్య గురించి వివరించి రైతులందరికీ కచ్చితంగా రిజిస్ట్రేషన్ చేయాలని లేకపోతే వారికి పీఎం కిసాన్ గాని, ఏ ప్రభుత్వ పథకం కానీ వర్తించదని తెలియజేసి రైతులను రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వై.వి రమణరావు ,జిల్లా వ్యవసాయ కార్యాలయ ఎ . ఓ రమేష్ రాజు, ఏ ఓ. రమాదేవి,టెక్నికల్ ఏవో కరుణాకర్ రెడ్డి ,కేవీ పల్లి ఏ.ఓశ్రావణి, కలకడ ఏ.ఓ లావణ్య ,ఏఈఓలు జ్యోష్న, ఇంద్ర, నజీర్ రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ పై స్టంట్ చేసిన యువకులపై కేసు నమోదు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డు మార్గంలో గురువారం సాయంత్రం స్కూటీపై వేగంగా, నిర్లక్ష్యంగా స్టంట్‌లు వేసిన ఇద్దరు యువకులపై శుక్రవారం రాయచోటి పోలీసులు కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. బైక్ ఇచ్చిన యజమానిపై కూడా కేసు నమోదు చేశారు. ఇకనైనా తల్లిదండ్రులు తమ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ కూడా ఎలాంటి వాహనాలు ఇవ్వరాదని సిఐ చలపతి తెలిపారు. పట్టణంలో ఎవరైనా అజాగ్రత్తగా వాహనాలు నడిపితే నిఘా ఉంచి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ పరిసర ప్రాంతాలలో పట్టణంలో పోలీసులు నిఘా అనునిత్యం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని వాహన యజమానులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నిబంధనల ప్రకారం డ్రైవ్ చేయాలన్నారు.

విలేకరి అమర్‌కు సతీష్‌రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-పులివెందుల:వేంపల్లె విశాలాంధ్ర విలేకరి అమర్‌నాథరెడ్డిని శుక్రవారం వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి సతీష్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. మంగళవారం అమర్ తండ్రి నారాయణరెడ్డి అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమర్ స్వగ్రామం పాములూరుకు సతీశ్‌రెడ్డి వెళ్లి పరామర్శించి అమర్ కుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట పాములూరు సర్పంచ మధుప్రభాకర్‌రెడ్డి, మురళీ మోహన్‌రెడ్డి, విష్ణువర్ధన రెడ్డి, మస్తాన్‌రెడ్డి, పుల్లారెడ్డి, సాయిమస్తాన్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఆదినారాయణరెడ్డి ఉన్నారు.

జేఎన్టీయూ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చునకు కృషి

క్రీడా, వార్షికోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కలికిరి: జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో యూనివర్సిటీగా మార్పు చేయడానికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వం రావు అధ్యక్షతన నిర్వహించిన క్రీడా, వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014లో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఈ కళాశాలను పూర్తి చేశామన్నారు. అప్పటినుండి రాష్ట్రంలోని ఎంతోమంది వివిధ ప్రాంతాల విద్యార్థు లకు ఇక్కడ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి కేంద్ర బిందువుగా మారిందన్నారు. కలికిరిని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఇంజనీరింగ్, డిగ్రీ, ఐటిబిపి, సైనిక్ స్కూలు, సిఆర్పిఎఫ్, పాలిటెక్నిక్, హార్టికల్చర్ లాంటి ఎన్నో విద్యాసంస్థలను నెలకొల్పటం జరిగిందన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీని చేసే దిశగా కృషి చేస్తామన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సైతం ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా తెలిపామన్నారు. అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ తాను 2005 నుండే వాలీబాల్ ఆడటం మొదలుపెట్టానని, వివిధ చాంపియన్ షిప్‌లో ఎన్నో పథకాలు సాధించి, ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, తనకు ఇష్టమైన ఇన్ కమ్ ట్యాక్ ఆఫీసర్ గా స్థిర పడ్డానన్నారు. ఇటీవల ఈ కళాశాలలో జరిగిన ఇంటర్ కాలేజియేట్ గేమ్స్ మీట్‌లో గెలిచిన క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కళాశాలలో చదివే సమయంలోనే క్రీడలకు మంచి అవకాశం ఉంటుందని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ కళాశాలలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ మొదటి వారంలో స్పోర్ట్స్ మరియు వార్షికోత్సవ సంబరాలను నిర్వహిస్తున్నామని, ఈరోజు తమ ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడకు విచ్చేసిన ఎమ్మెల్యే నల్లారి కిషన్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, వారు కళాశాల ప్రాంగణంలో సూచించిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు చంద్రశేఖర్ రాజు సూచించిన క్రీడాభివృద్ధి సూచనలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తూ వీలైనంత తొందరగా వాటిని పూర్తిచేసేలా కృషి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ త్యాగరాజు, హెచ్ఓడిలు, పిఈటీ సునీత, నాన్ టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి దుప్పట్లు అందజేత

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి పట్టణం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో కృష్ణ హాస్పిటల్ ఎండి డా హెచ్.ఉషారాణి ఆర్థిక సహాయంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి 30 దుప్పట్లను ఆసుపత్రి సూపరిండెంట్ డా.డేవిడ్ సుకుమార్‌కు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి. శివారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందే రోగులకు 30 దుప్పట్లను అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని, అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జీఎంటి కోఆర్డినేటర్ పిఎస్ హరినాథ్ రెడ్డి, జోన్ చైర్మన్ షేక్. మహమ్మద్, డిస్ట్రిక్ట్ చైర్మన్ వి.హరీష్ చంద్ర, కార్యదర్శి షేక్. ఇందాద్ అహమ్మద్, డా.మహేశ్వర్ రాజు, స్టాఫ్ నర్స్ పద్మావతి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నందు గర్భవతులు, బాలింతలకు ,యుక్త వయస్సు అమ్మాయి లకు లింగ వివక్షత నిర్మూలన పై అవగాహన కార్యక్రమం హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ పిల్లల శాతం మగ పిల్లల కంటే తగ్గిపోతుందటం విచారకరమన్నారు. అందుకే ఆడ పిల్లని గౌరవిద్దాం, ఆడపిల్లని చదివిద్దాం, భేటీ బచావో . భేటీ పడా వో కార్యక్రమం ప్రాధాన్యత గురించి మరియు గర్భస్థ పూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం 1994 గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమం ఈ వో ఆర్. డి సాయి ప్రతాప్ రెడ్, మహిళా పోలీసు ప్రవీణ ,ఆరోగ్య కార్యకర్తశుక్రూ,అంగన్వాడీసిబ్బంది సుజాత,తేజ రేవతి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

విశాలాంధ్ర-పులివెందుల: బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని కౌన్సిలర్ విజయకుమార్ నాయుడు పేర్కొన్నారు. పులివెందుల పట్టణ పరిధిలోని 14వ వార్డు పరిధిలో శుక్రవారం ఈ అంశంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. బాల్యంలో వివాహం చేయడం వల్ల భవిష్యత్తులో వారు శారీరకంగా ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎక్కడ అసాంఘిక కార్యకలాపాలు ప్రోత్సహించకూడదని ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశాలుంటే వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో జీవించేలా ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురంలోని వైఎస్ రాజారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 7వ తేదీ నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభిస్తామని ప్రిన్సిపల్ స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి రాసిన విద్యార్థులు కూడా జూనియర్ కళాశాలలో సంప్రదించి దరఖాస్తులు పొందవచ్చన్నారు. ఈ ఏడాది మొదటి సంవత్సరం విద్యార్థులకు సిబిఎస్ఇ సిలబస్ ప్రకారం బోధన ఉంటుందన్నారు. కళాశాలలో ఎంపీసీ,బైపీసీ,సిఈసి గ్రూపులు తెలుగు ఇంగ్లీష్ మీడియం ఎం.బైపీసీ ఇంగ్లీష్ మీడియం,హెచ్ఇసి తెలుగు మీడియం గ్రూపులు ఉన్నాయని పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు వారి స్టడీ సర్టిఫికెట్, టిసి తీసుకొని వచ్చి కళాశాల నందు అడ్మిషన్లు పొందాలని స్వర్ణలత కోరారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని యాపిల్ మెడికల్ స్టోర్ వద్ద శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మానవతా సంస్థ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మానవతా సంస్థ డైరెక్టర్ సదాశివరెడ్డి, చైర్మన్ కొండారెడ్డి కోశాధికారి హరిశ్చంద్రారెడ్డి, ఈసీ మెంబరు రాజేశ్వర్‌రెడ్డి, సభ్యులు శివరామిరెడ్డి, నారాయణరెడ్డి, మెడికల్‌షాపు యజమాని గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి :ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేలు నియోజకవర్గంలోని గురువారం రాత్రి కురిసిన అకాల వడగండ్లు గాలులతో కూడిన వర్షాలకు వందలాది ఎకరాలలో అరటి తోటలు నేలమట్టమయ్యాయి. పొగాకు పంటలు తడసి ముద్దయ్యాయి. సజ్జలు వరి ఇతర పంటలతో కూడా నష్టపోయిన రైతులు, చేతకొచ్చిన పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. దీంతో కోతకు వచ్చిన ఆ దశలో నేల పాలు కావడంతో రైతుల బాధలు వర్ణనాతీతం ఉంది. సుమారుగా పంటలు ఖర్చులు సుమారుగా లక్షల పైగా పెట్టుబడి పెట్టడాని ఇప్పుడు పంట పూర్తిగా నేలపాలు అయిందని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం స్పందించి అధికారుల ద్వారా ఒక ప్రణాళిక తయారు చేసి పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు ఇన్సూరెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అరణ్య స్విమ్మింగ్ పూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని పెన్నా కాంపౌండ్ ఎదురుగా చలమారెడ్డి పల్లి బైపాస్ దగ్గర అరణ్య స్విమ్మింగ్ పూల్‌ను ఓనర్ సుబ్బారెడ్డి ఆహ్వానం మేరకు టీడీపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డితో కలిసి ఎమ్మెల్యే, ప్రభుత్వ మాధవి ప్రారంభించారు. శుక్రవారం స్విమ్మింగ్ పూల్ యజమాని సుబ్బారెడ్డి ఆహ్వానం మేరకు వీరు హాజరై రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈత నేర్చుకోవడానికి, ఆరోగ్యం కోసం స్విమ్మింగ్ పూల్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శివారెడ్డి, కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, మానస, సుదర్శన్ రెడ్డి, అరుణ, రాజశేఖర్ రెడ్డి, సూర్యనారాయణ, నాగేంద్ర కుమార్, జఫ్రుల్లా, టిడిపి నాయకులు నానాపల్లె నారాయణరెడ్డి, రాడ్ బెండర్ శంకర్, మునిస్వామి, రాయచోటి శ్రీకాంత్, చలమారెడ్డి పల్లె దాసు కరిముల్లా, రాజగోపాల్ రెడ్డి, చిన్నబాబు, అడ్వకేట్ గౌతమ్, రమణారెడ్డి మన్సూర్ అలీ ఖాన్, ఖాజా పీర్, రవితేజ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

ఘనంగా గురుకుల విద్యాపీఠ్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గురుకుల విద్యాపీఠ్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి, ఏవిఆర్ విద్యాసంస్థల అధినేత ఎ.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఎ. వీర కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యూకేజీ నుంచి ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంత ఎత్తు ఎదిగిన పాఠశాల జీవితాన్ని మరువకూడదని చెప్పారు. గురుకుల్ విద్యాపీఠ్, ఏవిఆర్ విద్యాసంస్థలు విద్యను అందించడంలో ముందు వరుసలో ఉందని కొనియాడారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తూ ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏవిఆర్ విద్యాసంస్థల సీఈవో ఎ.ఎల్. వివేకానంద, పాఠశాల ప్రిన్సిపల్ ముని చంద్ర, వైస్ ప్రిన్సిపల్ ఇ.నరసింహులు, క్యాంపస్ ఇన్చార బాబా ఫక్రుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవీన టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను తయారు చేయాలి

ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రా రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నవీన టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను తయారు చేయాలని ఎంఎల్‌సి ఎం.వి. రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అక్కయ్య పల్లె లో ఉన్న సాయిబాబా పాఠశాలలో 'స్కిల్ కార్నివల్' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను వారి అభిరుచులకు తగ్గట్టుగా పెంచాలని తెలిపారు. చిన్నప్పటి నుంచి విద్యార్థులలో సమయాభావన, విలువలు పెంపొందించేటట్లు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆధునిక టెక్నాలజీ కనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని చెప్పారు. 33 సంవత్సరాలుగా సాయిబాబా విద్యాసంస్థలు ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. సాయిబాబా విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఎం.వి.సాయి సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏడాది పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో అద్భుత ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు చెప్పారు. పాఠశాల సీఈవో, కార్పొరేటర్ ఎం.వి.శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే బాంధవ్యాలు, సహకారాల గురించి తెలియజేయాలని పేర్కొన్నారు. వివిధ రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయ బృందము, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ భాష్యం పబ్లిక్ స్కూల్ క్యాంపస్‌లో

ఘనంగా 19వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప బాలాజీ నగర్ లోని శ్రీ భాష్యం పబ్లిక్ స్కూల్ క్యాంపస్ లో 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ యమ్.వి రామచంద్రారెడ్డి శ్రీహరి కాలేజీ కరెస్పాండంట్ సుబ్బారెడ్డి రామాంజనేయులు డాక్టర్ వారణాసి ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవర్చుకోవాలని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు అవుతాయని అన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యార్థుల మనస్తత్వాలను జాగృతి పరిచే దిశగా సెలబ్రేషన్స్ నిర్వహించామని పాఠశాల యాజమాన్యం నాగ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. గత సంవత్సరాలలో మంచి మార్కులు పొంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

శ్రీనివాస రెడ్డిని కలిసిన ఒంటిమిట్ట నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి, ఒంటిమిట్ట ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వచ్చి కడప క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి, జిల్లా అధ్యక్షుడుగా పార్టీ అభివృద్ధికి సహకారం గురించి చర్చించారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

: డాక్టర్ చొప్ప గంగిరెడ్డి

అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో వేడుకగా ఫేర్వెల్ డే

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కళాశాల చైర్మన్ డాక్టర్ చొప్ప గంగిరెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం ఫార్మసీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరినీ అభినందించారు. పరిశ్రమలో ప్రతి విద్యార్థి తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు.గౌరవ అతిథిగా పాల్గొన్న అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈ సాయి బాబా రెడ్డి ఇటీవల నిర్వహించిన క్యాంపస్ నియామకాల లో ఉద్యోగాలను సంపాదించిన విద్యార్థులు అందరినీ అభినందిస్తూ తమ ఉద్యోగంలో కెరీర్ కు ముఖ్యమైన అంశాలపై వివరించారు. పాల్గొన్న కళాశాల వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులు పలు దేశాలలో ఎన్నో రంగాల్లో సేవలు అందిస్తున్నారని, కళాశాల పునాదిరాయిగా క్రమశిక్షణ అందుకు ముఖ్యమైన భాగం అని ప్రస్తుతం విద్య పూర్తికానున్న విద్యార్థులు కూడా భవిష్యత్తులో తమ ఉదాహరణలు తీసుకొనటానికి గొప్ప స్థాయికి ఎదగాలని కోరారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ బి ఫార్మసీ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరినీ వారి యొక్క విద్యార్హత మరియు ఉన్నత విద్య భవిష్యత్తు సఫలం కావాలని ఆశిస్తూ ఈ స్థాయికి చేరుకోవటానికి సహకరించిన కళాశాల బృందాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థిని అదృశ్యం

విశాలాంధ్ర-మదనపల్లె: 10వ తరగతి పరీక్ష రాయడానికి మదనపల్లెకి వచ్చిన విద్యార్థిని అదృశ్యమైన సంఘటనపై రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ రహీం కథనం మేరకు మదనపల్లె మండలం, కోళ్లపై గ్రామానికి చెందిన 15ఏళ్ళ మైనర్ బాలిక 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేందుకు రోజు మదనపల్లెకు వచ్చి వెళ్ళేది. చివరిరోజు సాంఘిక శాస్త్రం పరీక్షరాసేందుకు జడ్పీ హైస్కూల్ కు వచ్చిన విద్యార్థి పరీక్ష అనంతరం అదృశ్యమైంది. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించిన ఆచూకీ లభించలేదు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.